క్లుప్తంగా

శారదాపీఠంలో ఘనంగా భోగి



శిష్యపరివారంతో భోగిమంట వేస్తున్న స్వామీజీలు

పెందుర్తి: చినముషిడివాడలోని శ్రీశారదాపీఠంలో భోగి సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామీజీ పుణ్యస్నానం ఆచరించి భోగి మంట వేశారు. అనంతరం పీఠం ప్రాంగణంలోని దేవతామూర్తులకు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో విశేష పూజలు జరిపారు.శిష్యపరివారం పాల్గొన్నారు.

పైలకు సంక్రాంతి శుభాకాంక్షలు



శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: భోగి పండగను పురష్కరించుకొని ఆదివారం రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావును ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు బైలపూడి భగవాన్ జయరామ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల వితరణ



వృద్ధులకు దుప్పట్లు, సరకులు అందజేస్తున్న కర్రి అప్పలస్వామి

సింహాచలం: సంక్రాంతిని పురస్కరించుకుని అడవివరంలో కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కర్రి అప్పలస్వామి ఆదివారం వృద్ధులకు నిత్యావసర సరకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 98వవార్డు నాయకుడు కర్రి సత్తిబాబు, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సిడగం శివ, నరవాడ ప్రవీణ్‌కుమార్, కర్రి మురళి పాల్గొన్నారు.

నేత్ర పర్వం.. గోదాదేవి కల్యాణం

- పోటెత్తిన భక్తులు
- పలు ఆలయాల్లో అన్నసమారాధనలు



పూజలందుకున్న వేంకటేశ్వరస్వామి



వెంకటాద్రిపై వేడుకల్లో పాల్గొన్న భక్తులు

పెందుర్తి: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా **పలు** దేవాలయాల్లో ఆదివారం గోదాదేవి, రంగనాథుని కల్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. స్థానిక వెంకటాద్రిపై ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, చక్రస్నానం జరిపి ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. అశేష భక్తజనం నడుమ అమ్మవారి కల్యాణాన్ని పండితులు వైభవంగా నిర్వహించారు. అశేషంగా తరలివచ్చిన భక్తులకు శ్రీవారి సేవకులు ప్రసాద వితరణ చేపట్టారు.

- సప్తగిరినగర్‌లోని అలివేలు మంగమ్మ సన్నిధిలో గోదాదేవి కల్యాణం వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు కల్యాణం తిలకించారు.
- పెందుర్తి పాత ఊరులో గోదాదేవి కల్యాణం నిర్వహించారు. అనంతరం పల్లకీ సేవ చేశారు. అమ్మవారికి సారె సమర్పించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధనలో భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.
- లక్ష్మీపురంలోని పోర్టు కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం కమనీయంగా నిర్వహించారు.

కమనీయం..

సింహాచలం: భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీగోదా రంగనాథుల కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. 85 మంది ఉభయదాతలు కల్యాణంలో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణలో మునిగితేలారు. వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తిని రంగనాథుడిగా అలంకరించారు. గోదాదేవిని పెళ్లి కూతురుగా ముస్తాబు చేశారు. వేద మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు మధ్య ఆలయంలోంచి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి వేదికపై అదిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నేత్ర పర్వంగా జరిపారు. అడవివరం గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు స్వామిని దర్శించుకున్నారు.

వైభవంగా గోదా కల్యాణం

భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం లక్ష్మీనృసింహనగర్‌లోని గోపీవల్లభస్వామి ఆలయంలో గోదాకల్యాణం వైభంగా నిర్వహించారు. గోదాదేవి, రంగనాథుడి ఉత్సవమూర్తులను వేదికపై అదిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణం తిలకించి పరవశించిపోయారు. ఆలయ కమిటీ నాయకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సౌభాగ్యపురంలో..

పెందుర్తి: సౌభాగ్యరాయపురం(ఎస్ఆర్ పురం)లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ సహకారంతో గోదా సమేత రంగనాథ స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. గొడవర్తి వెంకట సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు. గ్రామంలోని బాలికలు సాంస్కృతిక నృత్యాలతో ఆకట్టుకున్నారు.

సర్పంచ్ దూది విజయలక్ష్మి, నాయకుడు దూది వెంకటరమణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సింహగిరిపై స్వామీజీకి అప్పన్న చిత్రపటం అందజేస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి



వెంకటాద్రిపై గోదారంగనాథుడి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



గోపీజన వల్లభస్వామి ఆలయంలో గోదాకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సంక్రాంతి వచ్చిందె తుమ్మెద..

- సందడిగా భోగి పండగ
- నేడు సంక్రాంతి సంబరాలు



వాడచీపురుపల్లిలో భోగి మంట చుట్టూ సందడి చేస్తున్న యువకులు



వెంకటాద్రిపై భోగి మంటలు



భోగి పండగలో పాల్గొన్న యువకులు

పెందుర్తి: అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడే సంక్రాంతి పండగ రాకతో ఊరువాడ సందడి నెలకొంది. గ్రామాల్లో ఆదివారం భోగి మంటలతో సంబరాలకు అంకురార్పణ జరిగింది. వేకువజామునే భోగి మంటలు కాచి పెద్దలు, పిన్నలు సందడి చేశారు. పెందుర్తి, సబ్బవరం, పరవాడ, చినముషిడివాడ, సుజాతనగర్, పురుషోత్తపురంతో పాటు గ్రామీణ ప్రాంతంలో పిండి వంటలు గుమగుమలాడాయి. మట్టి కుండల్లో వంటకాలు నోరురించాయి. పిల్లాపాపలతో గ్రామాల్లో నూతన కళ వచ్చింది. డూడూ బసవన్నల ఆశీర్వచనాలు, కొమ్మదాసరి అల్లరి చేష్టలతో ఉత్సాహం ఉరకలేసింది. పలుచోట్ల జరిగిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. గ్రామాల్లో పండగ సంతలు కళకళలాడాయి. పెద్దల పండగ కలగూర కోసం దినుసులు సిద్ధం చేసుకున్నారు. సోమ, మంగళవారాల్లో సంక్రాంతి, కనుమ వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు.

సందడిగా భోగి

సబ్బవరం: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం భోగి పండగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. యువకులు పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి సందడి చేశారు.మహిళలు ఇళ్ల ముందు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా రంగురంగుల ముగ్గులు వేశారు. పలు గ్రామాల్లో యువకులు గాలిపటాలు ఎగురువేసి సందడి చేశారు.

పరవాడ: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోనాయుడుపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో భక్తులు ఆదివారం మేలుకొలుపు నిర్వహించారు. వాడచీపురుపల్లి కూడలిలో భారీ ఎత్తున భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ముగిసిన నగర సంకీర్తన



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

సబ్బవరం: మండలంలో ధనుర్మాసం ప్రారంభం నుంచి ఆరంభించిన నగర సంకీర్తనల కార్యక్రమం ఆదివారంతో ముగించారు. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వారంతా ఆదివారం వేకువ జామున లేచి స్థానిక రామాలయంలో సీతారాముల విగ్రహాలను దర్శించి నగర సంకీర్తనలను విరమించారు. కోరాడ శ్రీను, ముర్రి కనకరాజు, దంగేటి నాని, ఆనంద్,ఉసిరికల రమేష్, సమర సతా సేవా ఫౌండేషన్ మండల ఇన్చార్జి పట్నాయక్ పాల్గొన్నారు.

మెట్ల మార్గంలో స్వచ్ఛభారత్

సింహాచలం: బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం సింహగిరి మెట్లమార్గంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు వరాహలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకుడు పూడిపెద్ది శర్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రి అభివృద్ధికి సహకారం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి: విశాఖ తిరుమలగా పేరుగాంచిన వెంకటాద్రి అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. భక్తులకు వెంకటాద్రిపై అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. వెంకటాద్రిపై దేవదాయశాఖ నిధులు రూ.కోటితో ఏర్పాటు చేయనున్న పుష్కరిణి పనులకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ చేతుల మీదుగా ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాద్రి అభివృద్ధికి జీవీఎంసీ నుంచి ఇటీవల కాలంలో అనేక నిధులు కేటాయించిందన్నారు. ముందుగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈవో నీలిమ, ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యులు, వెంకటాద్రి ప్రతినిధులు, సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోదాదేవి అలంకరణ పోటీలు



గోదాదేవి అలంకరణ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

సింహాచలం: భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ శ్రీశారదాపీఠం ఆధ్వర్యంలో సింహగిరిపై స్వధర్మ వాహిని సభ్యులు ఆదివారం గోదాదేవి అలంకరణ పోటీలునిర్వహించారు. పలువురు చిన్నారులు, యువతులు గోదాదేవి అలంకరణలో కనువిందు చేశారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు వారణాసి దినేష్‌రాజ్, సువ్వాడ శ్రీదేవి బహుమతులు అందజేశారు. అన్నమయ్య సేవాట్రస్ట్ సభ్యులు సునీత, తోట సత్య, దేవస్థానం సిబ్బంది శ్యామల ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ బ్రైట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Further Studies and Abroad. Ph: 83417 74299 [V- 796971]

Real Estate

■ గుంటూరు జిల్లాలో గోరంట్ల, లాం, JKC రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ X రోడ్డు, రాజధానిలోని ప్లాట్లు పొలములు అ॥కొ॥. 9948779955 [G-8640]

FLAT FOR SALE

■ East Facing - 3BHK 1400 Sft Flat For Sale (Individual Floor) with all amenities (Incl Cupboard works) Near NAD. Ph : 97056 99402, 81211 94944 [V-6653]

PLOT FOR SALE

■ సంక్రాంతి ఆఫర్ రిజిస్ట్రేషన్ 'ఫ్రీ' విశాఖ 77వ వార్డు పరిధిలో 6 లక్షలకే 111 గజాలు ఇల్లు కట్టుకునేలా 150 బిట్లు కలవు. EMI కలదు. ఫోన్: 80196 24319, 70936 32399 [V-796970]

■ విజయనగరం భోగాపురంలో VMRDA అప్రూవ్డ్ Plots అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్ సదుపాయం కలదు. సంప్రదించండి : 89786 05566 [V-797158]

Services

ASTROLOGY

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ❖ Online / Offline ❖ అడ్మిషన్లు జరుగుచున్నవి ❖ క్లాసులు : ప్రతీ శని, ఆదివారాలలో @ గాయత్రి కాలేజ్, ద్వారకానగర్, & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్డు - జొన్నలగడ్డ శ్రీనివాస్, ఫోన్ : 99666 66659, 94413 89808, www.icasindia.org [V- 7525]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797111]

SEPTIC TANK CLEAN

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఐరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్: 90009 29977, 90009 27171 [V-2343]

Wanted

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167597]

■ Wanted (M/F) MLM Leaders, Telecallers, Marketing Executives, Managers, PRO's and Agents, (P/F Time) Salary Negotiable. Ph : 93464 10329 [V- 2347]

■ Wanted Male Vice Principals, Computer Operators and Cashiers. Qualification any Degree/ B.Tech/ P.G, Age Limit: 25 to 45 years. Salary: 10000/- to 25000/- Location: Vizag. Contact: 8008557071, 9248733302 [G-4976]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సింహగిరిపై విశేషంగా ధారోత్సవాలు



ఉత్సవమూర్తులను ఆలయంలోకి తీసుకెళ్తున్న సిబ్బంది

సింహాచలం: సింహగిరిపై నాలుగోరోజు ఆదివారం ధారోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను ఒక పల్లకీలో, మరో పల్లకీలో సువర్ణ అమ్మవారిని, చతుర్భుజ తాయారు అమ్మవారిని, గోదాదేవి అమ్మవారిని తిరువీధిగా గంగధార వద్దకు తీసుకెళ్లారు. అక్కడ వేదికపై అమ్మవార్లను అదిష్టింపజేసి పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం గంగధార వద్ద ఉన్న పురాతన మండపంలో స్వామిని, అమ్మవార్లను అదిష్టింపజేశారు. పాశుర విన్నపం పారాయణ చేశారు.

అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ



అక్షింతలు ఇంటింటికీ అందజేస్తున్న సర్పంచ్ అప్పలనాయుడు తదితరులు

సబ్బవరం: మండలంలోని రాయపుర అగ్రహారం పంచాయతీలో అయోధ్య రాముడి అక్షింతలను సర్పంచ్ పిల్లల అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ పిల్లల హరికృష్ణ , వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల రాజు,హైమ దంపతులు ,సింగంపల్లి గంగునాయుడు ,కోన పరదేశి ,బంధం అప్పల రాజు ,యూత్ సభ్యులు శేషు ,హరీష్, చంటి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

సింహాచలం: జీవీఎంసీ 98వవార్డు అప్పన్నపాలెం వద్ద బీఆర్‌టీఎస్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న మహిళ మృతి వార్త తెలుసుకుని అప్పన్నపాలెం వాసులంతా కన్నీరుమున్నీరుగా విలపించారు.పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు.. అప్పన్నపాలెంలో నివాసం ఉంటున్న గొలగాని అప్పలకొండ(57) స్థానికంగా పలు ఇళ్లలో పని చేస్తుంది. భర్త అప్పారావు, కొడుకు, కూతరుతో అప్పన్నపాలెంలో నివాసం ఉంటోంది. భర్త అప్పారావు నడవలేని స్థితిలో ఉంటున్నాడు. కొడుకు డిగ్రీ పూర్తిచేశాడు. కూతరు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇళ్లలో పనిచేస్తూ కుటుంబానికి అప్పలకొండ ఆధారంగా ఉంది. కాగా ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో అప్పన్నపాలెం వద్ద అప్పలకొండ రోడ్డు దాటుతుండగా బీఆర్‌టీఎస్ రోడ్డులో పాత గోశాల నుంచి వేపగుంట వైపు వెళ్తున్న ఆర్టీసీబస్ ఆమెను ఢీకొట్టింది. టైరు కింద పడిపోవడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అప్పలకొండ బంధువులు, అప్పన్నపాలెం నివాసితులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకుని విలపించారు. పెందుర్తి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని నిరసన



బాటజంగాలపాలెం టోల్ గేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లు

సబ్బవరం:కేంద్ర ప్రభుత్వం ట్రక్ డ్రైవర్లపై తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని జయహో రథసారథి డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసు యేలేటి డిమాండ్ చేశారు. మండలంలోని బాటజంగాలపాలెం టోల్‌గేట్ వద్ద ఆదివారం పలువురు డ్రైవర్లు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన డ్రైవర్లపై ఇటువంటి చట్టం తీసుకురావడం అన్యాయమన్నారు. జీవోను రద్దు చేయ కుంటే ఈనెల 17 నుంచి దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ భూపతిరాజు, కిశోర్, ఆర్. ముత్యాలనాయుడు,కాపుశెట్టి ప్రసాద్, నూరిబాబు, గవర అప్పారావు, గంగరాజు,అప్పలరాజు, చిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విలేజ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



రావలమ్మపాలెంలో బ్యాటింగ్ చేసి టోర్నీ ప్రారంభిస్తున్న చొక్కాకుల వెంకటరావు

సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి శివారు రావలమ్మపాలెంలో ఆదివారం విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. వైఎస్సార్‌సీపీరాష్ట్ర కార్యదర్శి, వీకేపీసీపీఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 10 ఏళ్లుగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నామని చెప్పారు. 16 జట్లు పాల్గొన్న టోర్నీలో విజేతలకు 16వ తేదీన వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులుగా రూ.20 వేలు,రూ 15 వేలు, రూ.10 వేలతో పాటు జ్ఞాపికలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ ముత్యాల నాయుడు, నాయకులు చొక్కాకుల అనిల్ కుమార్, గొర్లి అప్పారావు, గొంప రమణ, గొంప ముత్యాల నాయుడు,జగన్నాథం, సబ్బవరపు దొరతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.